క్లుప్తంగా

నేడు అమ్మవారిపేటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

హన్మకొండ: ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అక్టోబర్ 1న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. అమ్మవారిపేట గ్రామ ప్రాంతంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ సదస్సు



వరంగల్: నగరంలో కొన్నేళ్లుగా ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని నివాసముంటున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు పార్టీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సదస్సు జరగనున్న అబ్బూస్ ఫంక్షన్ హాల్‌ను నాయకులతో కలిసి ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాషుమియా, పనాస ప్రసాద్, నాయకులు గన్నారపు రమేష్, గుండె బద్రి, ల్యాదెళ్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేడియంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కాజీపేట రూరల్: స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా కాజీపేట రైల్వే స్టేడియంలో రైల్వే ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో డీజిల్ షెడ్ ఎండీఎంఈ భానుప్రకాష్, ఏసీఎంటీ రవీంద్రకుమార్, రైల్వే మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాస్, ఇన్‌స్టిట్యూట్ ట్రెజరర్ గిరిమిట్ల రాజేశ్వర్, డీజిల్ ఇన్‌స్టిట్యూట్ సెక్రటరీ సాల్మన్‌రాజ్, ప్రశాంత్, ప్రవీణ్, భాస్కర్‌రెడ్డి, ఇన్‌స్టిట్యూట్ బాయ్స్ సాంబయ్య, సమద్, రవి, రఫీ పాల్గొన్నారు.

బొజ్జా తారకానికి నివాళి

నయీంనగర్: సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రజా హక్కుల నేత అమరుడు బొజ్జా తారకం 8వ వర్ధంతి సభను హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ బొజ్జా తారకం – విజయభారతి దంపతులిద్దరు సమాజ హితం కోసమే పనిచేశారని అన్నారు. కార్యక్రమంలో ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య, అంకేశ్వరపు రమేష్, పైడి శ్రీరాములు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ జయరాజ్‌కు సేవారత్న అవార్డు



మడికొండ: మడికొండ పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న జయరాజ్‌కు భారతీయ స్ఫూర్తి సేవారత్న అవార్డును హైదరాబాద్‌లోని కింగ్‌కోటి తిలక్ రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం అందజేశారు. జయరాజ్ 16ఏళ్లుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి ప్యూర్ స్మైల్ చారిటబుల్ ట్రస్ట్ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండేషన్ చైర్మన్ ఆకుల రమేష్ అవార్డును అందజేశారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ మర్కజీ హైస్కూల్ విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను యూత్ ఫర్ ఆర్గనైజర్ మల్లికార్జున్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెడ్‌మాస్టర్ రామారావు, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, మధుసూదన్, కంది శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, సరిత, సమ్మిరెడ్డి పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాలకు రండి



కాశిబుగ్గ: వరంగల్ – నర్సంపేట ప్రధాన రహదారిలోని దయానందకాలనీ సమీపంలో ఉన్న కనకదుర్గా మాత దేవాలయంలో ఈనెల 3నుంచి జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు హైదరాబాద్ సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖకు సోమవారం ఆహ్వాన పత్రికను ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ అందజేశారు.

నిర్వహణ లోపం.. దుర్వాసనతో సతమతం

- కాజీపేట వ్యవసాయ శాఖ కార్యాలయంలో స్వచ్ఛత కరువు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు



కాజీపేట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఉన్న వ్యవసాయ శాఖలో అధ్వానంగా మారిన మూత్రశాలలు

కాజీపేట: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికారులు.. తడి, పొడి చెత్తను వేరు చేసి స్వచ్ఛ వాహన డ్రైవర్లకు ఇవ్వడానికి ఒక్కో ఇంటింటికి రెండేసి చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం 66 మంది సీఆర్పీలను నియమించి ఇంటింటా ప్రచారం చేయించారు. బహిరంగ ప్రదేశాలు, నాలాల్లో చెత్త పారవేత, మల, మూత్ర విసర్జనను నిషేధించారు. స్వచ్ఛతను పాటిస్తున్న ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను గుర్తించి స్వచ్ఛ అవార్డులు ప్రదానం చేసి అభినందిస్తున్నారు. అయితే, తమ కార్యాలయంలోని సామూహిక మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్వహణను మాత్రం వారు గాలికి వదిలేయడం విమర్శలకు తావిస్తోంది.

శుభ్రం చేసే వారు లేక..

కాజీపేట సర్కిల్ కార్యాలయం ఆవరణలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఇక్కడికి నిత్యం వివిధ పనులపై వందలాది మంది ప్రజలు వస్తుంటారు. అందుకనుగుణంగా కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే, కనీసం తాగునీటి సౌకర్యం, మూత్రశాలల నిర్వహణను కూడా పట్టించుకోకపోవడంపై కార్యాలయాలకు వచ్చే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండల వ్యవసాయ కార్యాలయం ఆవరణలో ఉన్న ప్రత్యేక టాయిలెట్లు బాగుంటే చాలు అనే భావనతో ఉన్నారు. ప్రజలు వినియోగించే మూత్రశాలలను మాత్రం వారు పట్టించుకోవడం లేదు. కనీసం వాటిని శుభ్రం చేసే వారు లేక దుర్వాసన వస్తోంది.

చర్యలు తీసుకోవాలి

ప్రజల సౌకర్యార్థం నిర్మించిన వ్యవసాయ కార్యాలయంలోని మూత్రశాలలు కంపువాసనను వెదజల్లుతున్నాయి. మూత్రశాలల నిర్వహణను కూడా పట్టించుకోకపోవడంతో ప్రధానంగా మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి టాయిలెట్ల నిర్వహణను పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సర్వమత సమ్మేళనానికి నిలయం భారత్



చర్చి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

హన్మకొండ: సర్వమత సమ్మేళనానికి భారత దేశం నిలయమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ వడ్డెపల్లి 100 ఫీట్ల రోడ్డులో ఇండియన్ పెంతకోస్తు చర్చి సౌజన్యంతో నిర్మించనున్న నూతన చర్చి నిర్మాణానికి పాస్టర్లతో కలిసి ఎమ్మెల్యే సోమవారం భూమిపూజ చేశారు. పాస్టర్ కోర్నిలెస్, స్టేట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హారోన్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, నాయకులు డాక్టర్ శ్రావణ్, తాళ్లపల్లి సుధాకర్, పున్నంచందర్, మేరి, తాళ్లపల్లి రవీందర్ పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం

నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధి నిధుల కేటాయింపులో సమ ప్రాధాన్యం పాటిస్తున్నట్లు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో కాలనీ అభివృద్ధి సేవా కమిటీ సమావేశం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మారెడ్డి, 51వ డివిజన్ అధ్యక్షుడు కొండా నాగరాజు, కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షురాలు జయశ్రీ, సలహాదారుడు ప్రొఫెసర్ వి.రవీందర్, అధ్యక్షుడు కె.వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

కాలనీలో వసతులు కల్పించాలి

శ్యామల దుర్గాదాస్ కాలనీలో వసతులు కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆదేశించారు. అధికారులతో కలిసి పార్కును సందర్శించారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు పున్నోజు వీర బ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు తంగళ్లపల్లి శంకరాచారి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

జ్వర సర్వేకు సహకరించాలి

హన్మకొండ: ఇంటింటా జ్వరం సర్వేకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. రాంనగర్ బంజారా కాలనీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ చాడ స్వాతి, అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మదన్‌మోహన్ రావు, డాక్టర్ గీత, డెమో అధికారి వి.అశోక్ రెడ్డి, నాయకులు తడుక సుమన్ గౌడ్, లావుడ్య బాలు నాయక్, సుగుణాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మోహన్ నాయక్, భాను నాయక్, తిరుపతి నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ఆలయాల్లో మాస శివరాత్రి పూజలు



మడికొండ: రుద్రహోమం చేస్తున్న అర్చకులు



కాశిబుగ్గ: అన్నపూజ చేస్తున్న భక్తులు

మడికొండ: మాస శివరాత్రిని పురస్కరించుకొని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాగశాలలో గణపతి హోమం, రుద్ర హోమం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, సత్యనారాయణ శర్మ, సాయిశర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, దండిగం శ్రీనివాస్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో..

కాశిబుగ్గ: మాస శివరాత్రిని పురస్కరించుకుని వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకాలు, అర్చనలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నపూజ నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, డాక్టర్ గోనె జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ

హసన్‌పర్తి: క్రీడలతో క్రమశిక్షణ పెంపొందుతోందని జిల్లా యువజన క్రీడల అధికారి అశోక్ కుమార్ అన్నారు. కిట్స్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఇంటర్ కాలేజీయెట్ పురుషుల (ఫేజ్ –1) టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని పేర్కొన్నారు. క్రీడాకారుడు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. అనంతరం విజేతలకు ట్రోఫీని అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్‌రెడ్డి, కిట్స్ కళాశాల ఏఓ డాక్టర్ రమేష్‌రెడ్డి, కేయూ ఫిజికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, కిట్స్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు వెంకటస్వామి, మహేష్, నాగరాజు పాల్గొన్నారు.

గీత సహకార సంఘం ఎన్నిక

హసన్‌పర్తి: హసనపర్తిలోని గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వల్లాల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా వల్లాల గంగాధర్, ఉపాధ్యక్షుడిగా వల్లాల అశోక్, కోశాధికారిగా బొనగాని రఘు, సభ్యులుగా మేర్గు కుమారస్వామి, మద్ది శ్రీనివాస్, వల్లాల రంజిత్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా వల్లాల యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గౌడ సంఘం ఉపాధ్యక్షుడిగా రాజయ్య గౌడ్

కాజీపేట: తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన నాగపూరి రాజయ్య గౌడ్‌ను నియమించారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పిలుపునిచ్చారు. నగరంలోని ఒకటో డివిజన్‌కు చెందిన కుడా మాజీ డైరెక్టర్ నన్నబోయిన రమేష్ యాదవ్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రవియాదవ్‌తో పాటు పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిస్కాబ్ రాష్ట్ర చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మాజీ సర్పంచ్ దేవరకొండ అనిల్‌కుమార్, డివిజన్ అధ్యక్షులు చిర్ర రాజు, పొన్నాల రఘు, పీఏసీఎస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ కమలాకర్, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దూపకుంటలో బతకమ్మ గద్దె కూల్చివేత



కూల్చివేసిన బతుకమ్మ గద్దె

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ మండలం దూపకుంట గ్రామం 17వ డివిజన్ పరిధిలో 99శాతం ఎస్సీ జనాభా ఉంది. సద్దుల బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా వారంతా ఏకమై గ్రామ చెరువు కట్ట వద్ద బతుకమ్మ విగ్రహాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. చందాలు వేసుకుని చెరువు కట్టపై పనులను ప్రారంభించారు. ఈక్రమంలో బతుకమ్మ గద్దెను కొంతమంది సోమవారం జేసీబీ యంత్రంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అనిశెట్టి కుటుంబ సభ్యులపై కేసులు పెట్టి బతుకమ్మ గద్దెను కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

విద్యారణ్యపురి: రక్తదానం మరొకరికి ప్రాణదానం అని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానంపై ఉన్న అపోహలు తొలగించుకున్న రక్తదానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సురభివినోద్‌రావు, డాక్టర్ చిన్నా, సంధ్యారాణి, డాక్టర్ గన్‌సింగ్, ఎన్‌సీసీ ఆఫీసర్లు డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసూన పాల్గొన్నారు.

ముందస్తు బతుకమ్మ వేడుకలు



విద్యారణ్యపురి: వేడుకలో విద్యార్థినులు, అధ్యాపకులు



హసన్‌పర్తి: బతుకమ్మలతో రావు పద్మ, తదితరులు

విద్యారణ్యపురి: హనుమకొండలోని ప్రభుత్వ పింగిళి మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ముందుస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీకాంతం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మమత, రామరత్నమాల, కవిత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్‌బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెంబర్తి క్రాస్‌లోని ఏకశిల టెక్నో స్కూల్‌లో..

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం పెంబర్తి క్రాస్‌లోని ఏకశిల టెక్నో స్కూల్‌లో సోమవారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షీటీమ్స్ ఇన్‌స్పెక్టర్ సుజాత, అనురాగ్ హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి, ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ సువిజారెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చింతగట్టులోని సైకి పాఠశాలలో..

65వ డివిజన్ చింతగట్టులోని సైకి పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మలు తయారు చేసి, వాటిని పాఠశాల ఆవరణలో పేర్చి చుట్టూ తిరుగుతూ ఆడిపాడి సందడి చేశారు.

ఆకట్టుకున్న సైన్స్ డ్రామా ఫెస్టివల్



సైన్స్ డ్రామా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కాజీపేట అర్బన్: హంటర్‌రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్‌లో బెంగుళూరు విశ్వేశ్వరయ్య పారిశ్రామిక సాంకేతిక మ్యూజియం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన దక్షిణ భారత సైన్స్ డ్రామా జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. వాతావరణంలో మార్పులు.. దాని ప్రభావం అనే అంశంపై నిర్వహించిన డ్రామా ఫెస్టివల్‌లో తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల వేలేరు విద్యార్థులు పాల్గొన్నారు. అక్టోబర్ 17, 18వ తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు వారు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి ఎస్.శ్రీనివాసస్వామి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి అభినందించారు. కార్యక్రమంలో సైన్స్ సెంటర్ రిసోర్స్ పర్సన్ రాయబారపు నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ముగింపు సభలో మాట్లాడుతున్న సాయికుమార్

విద్యారణ్యపురి: విద్యారంగ సమస్యలు, హాస్టళ్లలోని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ (ఎస్ఎస్‌యూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ డిమాండ్‌చేశారు. పది రోజులపాటు జిల్లాలో పర్యటించిన విద్యార్థి పోరు యాత్ర ముగింపు సభ హనుమకొండలోని కేడీసీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లల్లో అనేక సమస్యలు తిష్ట వేయాలని ఆందోళన వ్యక్తం చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని సూచించారు. సభలో స్వేరోస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారపెల్లి మనోజ్, స్వేరోస్ జిల్లా బాధ్యులు శనిగరపు రాజేంద్రప్రసాద్, మాదారపు విజయ్‌కుమార్, చెట్టుపెల్లి శివకుమార్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మంత్రి సురేఖపై వ్యాఖ్యలు అభ్యంతరకరం

వరంగల్ అర్బన్: అణగారిన వర్గానికి చెందిన రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖపై సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పేర్కొన్న కామెంట్లు సభ్యసమాజం తలదించుకునేలా అభ్యంతరకరంగా ఉన్నాయని నగర మేయర్ గుండు సుధారాణి తీవ్రంగా ఖండించారు. ఈమేరకు బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వేయిస్తంభాల దేవాలయంలో స్వచ్ఛత హీ సేవ

హన్మకొండ కల్చరల్: మై భారత్ ఆధ్వర్యంలో వేయి స్తంభాల దేవాలయంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ జిల్లా అధికారి అన్వేష్ చింతల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్ సూరునేని, కేంద్ర పురావస్తుశాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారి మల్లేషం పాల్గొని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ కోఆర్డినేటర్ రాము ఆధ్వర్యంలో సుమతిరెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ విద్యార్థినులు పాల్గొని దేవాలయ ఆవరణను శుభ్రం చేశారు.

జాగ్రత్తలతోనే నేరాల నియంత్రణ

ఖిలా వరంగల్: నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల నియంత్రణలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని వరంగల్ షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ సూచించారు. శివనగర్‌లోని ఏకశిల డిజీ హైస్కూల్‌లో షీటీమ్ వరంగల్ ఆధ్వర్యంలో డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి అధ్యక్షతన ఆత్మరక్షణపై సోమవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని వివరించారు. డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, కానిస్టేబుళ్లు వంశీకృష్ణ, పూర్ణ పాల్గొన్నారు.

రుణమాఫీ అయిన రైతులకు రుణాలు

హసన్‌పర్తి: రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు మంజూరు చేస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. హసన్‌పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టాల్లో ఉన్న సహకార సంఘాన్ని లాభాల బాటలో తీసుకొచ్చినట్లు చెప్పారు. సొసైటీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, సభ్యులు కర్ణాకర్‌రెడ్డి, విజేందర్, చేరాలు, జానకి, సీతఊ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'పింగిళి'లో సమస్యలు పరిష్కరించాలి

హన్మకొండ: పింగిళి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ డిమాండ్ చేశారు. హనుమకొండ వడ్డెపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో సమావేశమయ్యారు. నాయకులు జన్ను మధు, రోకుల సతీష్, మహేందర్ పటేల్, అమృత రావు, చింతలపాణి అమరేందర్ రెడ్డి, శివరాం, కటకం రాజేష్ పాల్గొన్నారు.

ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టాలి

హన్మకొండ: ఆహార పదార్థాల్లో కల్తీని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కన్స్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ సీనియర్ కార్యదర్శి పల్లెపాడు దామోదర్ సూచించారు. రాంనగర్‌లో జిల్లా వినియోగదారుల కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఆహార పదార్థాలను కల్తీ చేయడం రోజురోజుకు ఎక్కువవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆహార భద్రత ప్రమాణాల పర్యవేక్షణలో 29 రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం 23వ స్థానంలో ఉండడం బాధాకరని వాపోయారు.

ఎంఈఓలకు వడుప్సా నేతల సన్మానం

వరంగల్: ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వరంగల్, ఖిలా వరంగల్ ఎంఈఓలు గంప అశోక్ కుమార్, వి.ప్రసాద్‌ను వడుప్సా వరంగల్ డివిజన్ కమిటీ నాయకులు వరంగల్ ఎంఈఓ కార్యాలయంలో సోమవారం కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు కె.భూపాల్‌రావు, వరంగల్ డివిజన్ అధ్యక్షుడు బి.కనకయ్య, సెక్రటరీ విలియమ్స్, కోశాధికారి సుధీర్, డివిజన్ సలహాదారు విద్యాసాగర్, ఉపాధ్యక్షులు రాజు, జి.సురేష్, జాయింట్ సెక్రటరీ నసీర్, కన్వీనర్ ఖలీల్, లీగల్ కన్వీనర్ ఉస్మాన్, అకడమిక్ కన్వీనర్ అశోక్, ప్రెస్ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావుకు మద్దతు

మామునూరు: మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థి ట్రస్మా రాష్ట్ర సలహాలదారు, విద్యావేత్త యాదగిరి శేఖర్‌రావుకు నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ (నిసా), వడుప్సా, ట్రస్మా సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు నిసా జాతీయ ఉపాధ్యక్షుడు జెఎస్.పరంజ్యోతి తెలిపారు. ఈమేరకు వరంగల్ ఆర్టీఏ జంక్షన్ సమీపంలోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్నేషనల్ హైస్కూల్‌లో వడుప్సా జిల్లా అధ్యక్షుడు అంకటి వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పరంజ్యోతి మాట్లాడారు.

దుర్గామాత ఉత్సవాలను విజయవంతం చేయాలి

కాజీపేట: దుర్గామాత నవరాత్రోత్సవాలను విజయవంతం చేయడానికి కార్యకర్తలు కష్టించి పనిచేయాలని ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు అయినవోలు రాధాకృష్ణ శర్మ సూచించారు. కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుమ్మ శ్రీనివాస్, సీనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సరెండర్ లీవ్ సొమ్మును విడుదల చేయాలి

వరంగల్ అర్బన్: వరంగల్ బల్దియా ఉద్యోగులకు 2023నాటి పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ సొమ్మును విడుదల చేయాలని జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేష్ డిమాండ్ చేశారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, నాయకులు ధర్మరాజు, బాలునాయక్, భాస్కర్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

కాజీపేట: సోమిడిలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా సహకార సంఘం సభ్యుడు కాయిత రాజ్‌కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మంది సభ్యులకు సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో 63వ డివిజన్ అధ్యక్షుడు రేణికుంట్ల కల్యాణ్ కుమార్, నల్లపు శివ పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని వినతి

కాళోజీ సెంటర్: జాబ్ క్యాలెండర్ ద్వారా నిర్వహించనున్న డీఎస్సీ, గురుకులాల్లో ఖాళీగా ఉన్న మ్యూజిక్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోస్టులు భర్తీ చేయాలని తెలంగాణ ఆర్ట్ క్రాఫ్ట్ అండ్ మ్యూజిక్ నిరుద్యోగుల అసోసియేషన్ నాయకులు కోరారు. ఈమేరకు వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారదను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ బాధ్యులు విజయ, పవన్ పాల్గొన్నారు.

కాలనీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

కాజీపేట: కాజీపేట పట్టణ పరిధిలోని అన్ని కాలనీల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల ఇన్‌చార్జ్ కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, బొల్లె పోగు ఇందిర, జి.అనిత, రాజేష్ పాల్గొన్నారు.

మడికొండలో వైద్య శిబిరం

మడికొండ: మడికొండ అంబేద్కర్ భవనంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్, జానపట్ల సారయ్య, జవ్వాజి కిషన్, జిట్ట అనిల్, ఏఎన్ఎం రోజా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏనుగులగడ్డలో..

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ పెద్దమ్మగడ్డ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏనుగుల గడ్డలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిత్ పాల్గొని స్థానికులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం స్రవంతి, ఎంఎల్‌హెచ్‌పీ బొక్క అశోక్, అంగన్‌వాడీ టీచర్ సబిత, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

వరంగల్: వరంగల్ జిల్లాలోని రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెల్దండి శ్రీనివాస్, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ కోరారు. ఈమేరకు ప్రజావాణిలో కలెక్టర్ సత్యశారదాకు సోమవారం వినతిపత్రం అందజేశారు.

పేకాట స్థావరంపై దాడి

హసన్‌పర్తి: రెడ్డిపురంలో పేకాట స్థావరంపై సోమవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.20,820 నగదు స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు.